క్లుప్తంగా

రాష్ట్రస్థాయి రగ్బీ పరిశీలకుడిగా పీడీ శ్రీనివాసులు


శ్రీనివాసులు

ధరూరు: రాష్ట్ర స్థాయిలో నిర్వహించే రగ్బీ పోటీలకు పరిశీలకులుగా ధరూరు ఉన్నత పాఠశాలలో ఫిజికల్ డైరెక్టర్‌గా పని చేస్తున్న పీ శ్రీనివాసులు ఎంపికైనట్లు పాఠశాల జీహెచ్ఎం ప్రతాప్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు రాష్ట్ర ఎస్‌జీఎఫ్ కార్యదర్శి రామిరెడ్డి ఎంపిక చేశారన్నారు. హైదరాబాద్‌లోని కొంపల్లిలోని సన్ ఫ్లవర్ పాఠశాలలో ఈ నెల 11, 12వ తేదీల్లో నిర్వహించనున్న అండర్ -14 విభాగంలో రగ్బీ పోటీలు నిర్వహించనుండగా.. ఆ పోటీల పరిశీలకులుగా ఎంపికయ్యారని తెలిపారు. పీడీ శ్రీనివాసులు ఎంపికపై ఉపాధ్యాయులు, జిల్లా వ్యాయామ ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.

క్యాటిల్ షెడ్లకు దరఖాస్తు చేసుకోండి

సాక్షి ఎఫెక్ట్..

శాంతినగర్: పాడి పశువులకు నిలువ నీడ లేక ఎండా వాన, చలిగాలులకు ఆరుబయట ఉండాల్సిన పరిస్థితులున్నాయని, రోగాలతో పశువులు చనిపోతూ రైతులు నష్టపోతున్నారని 'సాక్షి' దినపత్రికలో ఈ నెల 3న 'పశువులకు రక్షణేది' వార్త ప్రచురితమైంది. దీనికి స్పందించిన జిల్లా ఉపాధిహామీ పథకం అధికారులు ఎట్టకేలకు క్యాటిల్ షెడ్లకు రైతులు దరఖాస్తులు చేసుకోవాలని ప్రకటించారు. ఈ వార్తకు స్పందించిన జిల్లా అధికారి వడ్డేపల్లి మండల ఎంపీడీఓ రవీంద్రతో మాట్లాడారు. ఆరు పశువులున్న రైతులతో క్యాటిల్ షెడ్లకు దరఖాస్తులు తీసుకుని పశువుల పాకలు నిర్మించుకునే పాడి యజమానులు, రైతులకు అవకాశం కల్పించాలని ఆదేశించారు. దీంతో సోమవారం ఎంపీడీఓ ప్రకటన విడుదల చేశారు. ఎవరైనా క్యాటిల్ షెడ్ నిర్మించుకోదలచిన వారు ఆరు పశువులుంటే వెంటనే దరఖాస్తులు చేసుకోవాలని, రూ.56 వేలు మంజూరు చేస్తామన్నారు. 12 పశువులుంటే రూ.లక్షకు పైగా నిధులు మంజూరు చేస్తామని, పశువుల సంఖ్యను బట్టి నిధులు మంజూరు చేస్తామని ప్రకటించారు. అధికారుల ప్రకటనతో పాడి పశువుల యజమానులు, రైతులు చాలామందికి వారి పశువుల రక్షణకు పశువుల పాకల నిర్మాణానికి ప్రభుత్వ ప్రోత్సాహం అందుతుంది.

గుండెపోటుతో ఏఎస్ఐ మృతి


అయ్యన్న (ఫైల్)

ఎర్రవల్లిచౌరస్తా: గుండెపోటుతో ఏఎస్ఐ మృతి చెందిన సంఘటన ఇటిక్యాల పీఎస్‌లో సోమవారం చోటు చేసుకుంది. ఎస్ఐ అశోక్ బాబు కథనం మేరకు.. స్థానిక పీఎస్‌లో ఏఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న అయ్యన్న (60) ఛాతిలో నొప్పి రావడంతో చికిత్స నిమిత్తం కుటుంబ సభ్యులతో కలిసి కర్నూల్‌కు వెళ్లాడు. ఈ క్రమంలో కర్నూల్ బస్టాప్‌లో బస్సు దిగి ఆస్పత్రికి వెళ్తుండగా ఒక్కసారిగా కుప్పకూలి పడిపోయాడు. గమనించిన కుటుంబ సభ్యులు స్థానికుల సహాయంతో కర్నూల్ ప్రభుత్వాసుపత్రికి తరలించగా డ్యూటీలో ఉన్న డాక్టర్ పరిశీలించి అప్పటికే ఆయన గుండె పోటుతో మృతి చెందినట్లు ధ్రువీకరించినట్లు తెలిపారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు కర్నూల్ ఆస్పత్రికి చేరుకొని ఏఎస్ఐ మృతికి గల కారణాలను వైద్యులను, కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నట్లు తెలిపారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని ఎన్నో పీఎస్‌లలో ఆయన ఉత్తమ సేవలను అందించినట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

సైబర్ నేరగాళ్లపై అప్రమత్తంగా ఉండాలి



ఎర్రవల్లిచౌరస్తా: సైబర్ నేరగాళ్లపై ప్రజలు ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని, ఎట్టి పరిస్థితుల్లో బ్యాంకు, ఏటీఎం, ఓటీపీ వివరాలు చెప్పవద్దని, ఎవరైనా సైబర్ నేరానికి గురైతే వెంటనే 1930కి లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని పోలీసులు సూచించారు. ఎర్రవల్లి మండల పరిధిలోని ధర్మవరంలో సోమవారం ఎస్పీ ఆదేశాల మేరకు కోదండాపురం సీఐఎస్ ఆధ్వర్యంలో సామాజిక అంశాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా షీ టీమ్, పోలీస్ కళా బృందం సభ్యులు గ్రామస్తులకు మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలు, సైబర్ నేరాలు, బాల్య వివాహాలు, మూఢనమ్మకాలు, రోడ్డు భద్రతా నిబంధనలు, షీ టీమ్స్, డయల్ 100, పోలీస్ చట్టాలతో పాటు ప్రస్తుతం జరుగుతున్న పోకడల గురించి పాట, మాటల రూపంలో అవగాహన కల్పించారు. ఎక్కడైనా విద్యార్థులు, మహిళలు వేధింపులకు గురైతే షీ టీమ్ నంబర్లను 8712670312, 799313139 సమాచారం అందించాలన్నారు. మైనర్ బాలికలను లైంగికంగా వేధిస్తే పోక్సో చట్టం కింద కేసులు నమోదు చేస్తామన్నారు. హెచ్‌సీ రాదమ్మ, షీటీమ్, కళా బృందం సభ్యులు హనుమంతు, కృష్ణ, రామాంజనేయులు, బరోసా, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

రైతన్నకు పశుగ్రాసం కష్టాలు

- పెరిగిన వరిగడ్డి ధరలు
- నెట్టెంపాడు కింద సాగు పెరిగినా తగ్గని గడ్డి ధర
- నిత్యం పదుల సంఖ్యలో ట్రాక్టర్లలో వరి గడ్డి తరలింపు
- వేరుశగన పొట్టుకు మరింత డిమాండ్
- పాడి రైతులకు తప్పని తిప్పలు


ధరూరు మండలం నుంచి గద్వాలకు వరి గడ్డిని తరలిస్తున్న రైతులు

ధరూరు: అన్నదాతలకు పశుగ్రాసం కష్టాలు తప్పడం లేదు. వ్యవసాయాన్నే నమ్ముకున్న రైతులు, ముఖ్యంగా పాడి రైతులు అటు తమ పశువులను అమ్ముకోలేక.. ఇటు వాటికి గ్రాసం కొనుగోలు చేయలేక నానా అవస్థలు పడుతున్నారు. ఈ సారి వర్షాలు అంతంత మాత్రంగానే కురిడంతో రబీలో పంట సాగు తగ్గే అవకాశాలు ఉంటాయని భావించి రైతులు పశు గ్రాసం కొనుగోలు చేస్తున్నారు. మండలంలోనే నెట్టెంపాడు ఎత్తిపోతల పథకం ఉంది. ప్రాజెక్టు కింద ఏటేటా సాగు పెరుగుతున్నా గ్రాసం ధరలు మాత్రం అన్నదాతలకు అందుబాటులోకి రావడం లేదు. గతంతో పోలిస్తే గద్వాల నియోజకవర్గంలో వరి సాగు మూడితలు పెరిగింది. మండలంలో నెట్టెంపాడు ఎత్తిపోతల పథకం ద్వారా సాగు నీరు అందుతుండడంతో రైతులు సాగును పెంచారు. ఎందుకూ పనికి రాని భూములు నేడు సాగులోకి వస్తున్నాయి. వర్షాకాలంలో నెట్టెంపాడు పంపులు నడుస్తున్న క్రమంలో నియోజకవర్గంలోని ధరూరు, కేటీదొడ్డి, గద్వాల, ధరూరు మండలాలలోని చెరువును నింపుతున్నారు. తద్వారా భూగర్భ జలాలు పెరిగి తాగు నీటి ఇబ్బందులు ఉండకుండా చర్యలు తీసుకుంటున్నారు. ఏడేళ్లుగా మండలంలో సాగు అంతేస్థాయిలో పెరిగింది. బీడు భూములు ఏటేటా సాగులోకి వస్తున్నాయి.

పశుగ్రాసం పోగు..

పాడి సంపద ఉన్న రైతులు ప్రస్తుతం కోతలు కోయిస్తున్న సందర్భంగా పశు గ్రాసాన్ని పోగు చేసుకుంటున్నారు. ముందు జాగ్రత్తగా రైతుల వద్ద కొనుగోలు చేసిన గ్రాసాన్ని ఒక ప్రాంతంలో సిద్ధం చేసుకుని రానున్న రోజుల్లో పశువుల మేత కోసం కొనుగోలు చేస్తున్నారు. గద్వాల, ఇటిక్యాల, ఐజ మండలాల నుంచి రైతులు ఎక్కువగా వచ్చి కొనుగోలు చేస్తున్నారు. కోతకు ముందే పొలం దగ్గరనే రైతుల నుంచి వరి గడ్డిని కొనుగోలు చేస్తున్నారంటే గడ్డికి ఎంత మేరకు డిమాండ్ ఉందో ఇట్టే అర్థమవుతుంది.

పెరుగుతున్న పశు సంపద..

నియోజకవర్గంలో రోజురోజుకు పశు సంపద పెరుగుతోంది. ఒకప్పుడు ఈ ప్రాంతంలో సాగు తక్కువగా ఉండడంతో ఉన్న పశువులను అమ్ముకున్న సందర్భాలున్నాయి. అలాంటిది ప్రస్తుతం పెరుగుతున్న సాగుకు అనుగుణంగా పశు సంపద పెరుగుతున్నట్లు ప్రస్తుత పరిస్థితులను బట్టి తెలుస్తోంది. మండలంలోని నెట్టెంపాడు ఎత్తిపోతల పథకంలో భాగమైన ర్యాలంపాడు, గుడ్డెందొడ్డి రిజర్వాయర్ల కింద పెద్ద ఎత్తున వరి, వేరుశనగ సాగు చేస్తున్నా.. అన్నదాతలకు గ్రాసం కష్టాలు మాత్రం తీరడం లేదు. ఒక్కో ఎకరా గడ్డి రూ.3వేల నుంచి రూ.3,500 వరకు పలుకుతోంది. అంటే ఒక ట్రాక్టర్‌లో 2 నుంచి మూడు ఎకరాల గడ్డిని తరలిస్తారు. ట్రాక్టర్ కిరాయి, కూలీల ఖర్చులతో కలుపుకుని రూ.11వేల నుంచి రూ.15వేల వరకు ఖర్చవుతున్నట్లు రైతులు తెలిపారు. రైతులు మల్దకల్, ఇటిక్యాల, అయిజ తదితర ప్రాంతాలకు గడ్డిని తరలిస్తున్నారు. నిత్యం వందలాది ట్రాక్టర్లు, బొలెరో వాహనాల్లో గడ్డిని తీసుకెళ్తున్నారు.

అదనపు భారం..



నాకున్న పాడి, పశువుల కోసం గ్రాసాన్ని కొన్నాను. గతేడాదితో పోలిస్తే ఈసారి ఒక్కో ట్రాక్టర్‌కు రూ.2 నుంచి రూ.3వేలు అదనంగా చెల్లించాల్సి వచ్చింది. ఏళ్లుగా పాడి సంపదనే నమ్ముకున్న నాలాంటి రైతులు గ్రాసం ధరలు పెరగడంతో ఇబ్బంది పడుతు న్నారు. ముఖ్యంగా లోడ్ చేసే కూలీల ధరలు విపరీతంగా పెరిగాయి. అడిగిన కాడికి చెల్లించాల్సి వస్తోంది. ప్రభుత్వం ఉపాధి ద్వారా కూలీలకు చెల్లిస్తే బాగుటుంది.

– చిన్నభీసన్న, అమరవాయి

మంచి ధరలున్నాయి..



ఈ సారి ఎన్నడూ లేని విధంగా వరి పంటకు మంచి రేటు వచ్చింది. నాకున్న ఎకరం పొలంలో అర వరి సాగు చేయగా 15 క్వింటాళ్లు అయ్యాయి. క్వింటాలుకు రూ.3వేల వరకు ధర పలికింది. రాయచూరుకు తరలించి విక్రయించాను. మంచి వడ్లకు రూ.3వేలకు పైగానే ధర వస్తోంది. గడ్డికి కూడా మంచి ధర వచ్చింది. ఈ రేట్లు ఇలాగే ప్రతి ఏటా కొనసాగితే రైతుకు కొంత గిట్టుబాటు అవుతుంది.

– దావీదు, రైతు, ధరూరు

కార్తీకమాసం ప్రత్యేక పూజలు


శివాలయంలో పూజలు చేస్తున్న భక్తులు


కార్తీక దీపాలను వెలిగిస్తున్న భక్తులు

ఎర్రవల్లిచౌరస్తా: బీచుపల్లి పుణ్యక్షేత్రంలోని శివాలయంలో కార్తీక చివరి సోమవారం పురస్కరించుకొని భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు శివునికి ప్రత్యేక అభిషేకాలు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో బీచుపల్లికి చేరుకొని భక్తిశ్రద్ధలతో శివాలయాన్ని దర్శించుకొని ధ్వజస్తంభం ముందు కార్తీక దీపాలను వెలిగించారు.

ఉండవెల్లి: మండలంలోని అన్ని గ్రామాల్లోని శివాలయాల్లో శివుని పంచామృతాభిషేకాలు నిర్వహించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండల కేంద్రం, పుల్లూరు, తక్కశిల, చిన్న ఆముదాలపాడు, గ్రామాల్లో శివాలయాల్లో భక్తులు పూజలు నిర్వహించారు. పుల్లూరు కాలభైరవ ఆలయంలో స్వామికి అభిషేకం నిర్వహించి భక్తులు పూజలు చేశారు.

గద్వాల రూరల్: నదిఅగ్రహారంలోని కృష్ణానది ఎరకొండపై శ్రీపూర్ణలింగేశ్వరస్వామికి మున్సిపల్ చైర్మన్ బీఎస్ కేశవ్ ఆయన సతీమణి కళావతిలు ప్రత్యేక పూజలు చేశారు. అభిషేకం, పూజా కార్యక్రమాలు నిర్వహించి అనంతరం నదిలో దీపాలను వదిలారు.

మల్దకల్: మండలంలోని వివిధ గ్రామాలలో ఉన్న శివాలయాల్లో కార్తీక మాసం చివరి సోమవారం కావడంతో మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు రమేషాచారి, ధర్మేంద్ర, విజయ్, శ్రీకాంత్, పరమేశ్వరాచారి పూజలు చేశారు.

మానవపాడు: శివాలయాల్లో ప్రత్యేక పూజలను నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఆలయాల్లో పరమశివుడిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. మండలంలోని గ్రామాలలో బిల్వార్చన, పుష్పార్చన తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు.


ఉండవెల్లి శివాలయంలో..


పుల్లూరులో కాలబైరవ స్వామికి పూజలు

గుంతను పూడ్చండి



మానవపాడు: మండలంలోని పెద్దపోతులపాడు నంచి బొంకూరుకు వెళ్లే అంతర్జాతీయ రహదారికి మధ్యలో ఉన్న గుంత ప్రమాదకరంగా ఉంది. అంతర్జాతీయ రహదారి రోడ్డ మధ్యలో కల్వర్టు వద్ద గుంతలున్నా అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు. రాత్రి సమయాల్లో ప్రయాణించాలంటే చాలా మంది వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. ఉన్నతాధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకోవాలి



కేటీదొడ్డి: మండల కేంద్రంలోని పాఠశాలలో ఎంవీఎఫ్ ఫౌండేషన్ సభ్యుడు జయరాం ఆధ్వర్యంలోని సోమవారం విద్యార్థుల తల్లిదండ్రులకు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను క్రమం తప్పకుండా బడికి పంపించాలని విద్యార్థులను పనుల్లో పెట్టుకోకూడని వారి అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులకు ఎంవీఎఫ్ ఫౌండేషన్ వారు ఆటవస్తువులు క్యారంబోర్డ్, చెస్‌ను అందజేశారు. కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు ఉన్నారు.

పుస్తకాల పంపిణీ



కేటీదొడ్డి: మండలంలోని ఉన్న వివిధ గ్రామాల పాఠశాలలకు ఎంఈఓ సురేష్ ఆధ్వర్యంలోని రెండో విడత పాఠ్యపుస్తకాలను ఉపాధ్యాయులకు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు క్రమ శిక్షణతో చదివి మంచి ఫలితాలు తీసుకొచ్చేలా ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సీఆర్‌పీలు యుగంధర్, శివరాజ్, పాపయ్య, ఉపాధ్యాయులు ఉన్నారు.

కాంగ్రెస్ పాలన అవినీతిమయం

గద్వాల రూరల్: దేశాన్ని అత్యధిక సంవత్సరాల పాటు పాలించిన కాంగ్రెస్ పార్టీ హయాం మొత్తం అవినీతి, కుంభకోణాలమయమని బీ జేపీ జిల్లా అధ్యక్షుడు రాంచంద్రారెడ్డి అన్నారు. సోమవారం డీకే బంగ్లాలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఒరిస్సాలో కాంగ్రెస్ పార్టీ ఎంపీ ధీరజ్‌సాహు ఇంట్లో ఏకంగా రూ.300 కోట్లకుపైగా నగదు దొరకడం మరోసారి కాంగ్రెస్ అవినీతి బట్టబయలు చే సిందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అవి నీతిని ఎండగట్టి ప్రజలకు నిజాలు వెలుగుచూసేలా బీజేపీ నిరంతరం సిద్ధంగా ఉంటుందన్నారు. ఆయనతో పాటు రామాంజనేయులు, బండల వెంకట్రాములు, రవి, చిత్తారి కిరణ్, ఆసీఫ్ ఉన్నారు.

ఘనంగా క్రిస్మస్ వేడుకలు ప్రారంభం


కొవ్వొత్తులు వెలిగించి ప్రార్థనలు చేస్తున్న క్రైస్తవులు

గద్వాల: జిల్లాలో చేపట్టిన క్రిస్మస్ వేడుకలు సోమవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. జిల్లా కేంద్రంలోని పలు చర్చిలు రెండు రోజులుగా ఏసయ్య నామస్మరణతో మార్మోగుతున్నాయి. ఆయా చర్చిల పాస్టర్ల ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్నారు. క్రిస్మస్ వేడుకల్లో భాగంగా స్థానిక ఎంబీ మిస్సా చర్చిలో నిర్వహించిన క్యాండిల్ లైట్ సర్వీస్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పాస్టర్ ఛార్లెస్ శాంతిరాజు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ప్రత్యేక వర్తమానికులు ఆశీర్వాదం ప్రసంగించారు. యేసుక్రీస్తు లోకానికి వెలుగు ప్రసాదించడానికి, శాంతిని నెలకొల్పడానికి మానవ రూపాన్ని ధరించి ఈ లోకానికి వచ్చాడని చెప్పారు. యేసుక్రీస్తు చూపిన మార్గాన్ని ప్రతి ఒక్కరూ అనుసరించాలని సూచించారు. అనంతరం భక్తులందరూ కొవ్వొత్తులు వెలిగించి ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా క్వయిర్ బృందం క్రీస్తును స్తుతిస్తూ పాడిన పాటలు అలరించాయి. కార్యక్రమంలో సంఘ పెద్దలు సైమన్, ప్రభుదాస్, క్రిస్టఫర్, కులదీప్ నయ్యర్, విజయ్, దేవరాజు పాల్గొన్నారు.

పోస్టల్‌బీమాపై అవగాహన కల్పించాలి


అవగాహన కల్పిస్తున్న నారాయణగౌడు

మల్దకల్: గ్రామీణ ప్రజలకు పోస్టల్ బీమాపై అవగాహన కల్పించాలని ఉమ్మడి జిల్లా పోస్టల్ బీమా అధికారి నారాయణగౌడు బీపీఎం,అసిస్టెంట్ బీపీఎంలకు సూచించారు. సోమవారం మల్దకల్ పో స్టాఫీస్ ఆవరణలో బీపీఎం, అసిస్టెంట్ బీపీఎంల తో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లా డారు. గ్రామాలలో ప్రజలకు బీపీఎం పోస్టల్ బీమా గురించి వివరించి వారికి బీమా వల్ల కలిగే ప్రయోజనాలను వివరించాలన్నారు. గ్రామీణ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎస్‌పీఎం పీ సుధాకర్, సుధాకర్, బీపీఎం, అసిస్టెంట్ బీపీఎంలు నవీన్, శ్రీనివాసరెడ్డి, వెంకటేష్, రోహిణి, శాంతి, లక్ష్మీశారద, హరీష్, రాధాకృష్ణ, కిష్టన్న, క్రిష్ణ పాల్గొన్నారు.

ఉచిత ప్రయాణానికి ఆదరణ


నాగర్‌కర్నూల్ జిల్లా తెలకపల్లిలో బస్సు ఎక్కుతున్న మహిళలు

- బస్సుల్లో 60 శాతం మహిళల రాకపోకలు

స్టేషన్ మహబూబ్‌నగర్: కాంగ్రెస్ ప్రభుత్వం మహాలక్ష్మి పథకం కింద ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించగా రెండు రోజుల నుంచి బస్సుల్లో ప్రయాణించే మహిళల సంఖ్య క్రమేపీ పెరుగుతోంది. పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో ఉచిత ప్రయాణానికి అవకాశం కల్పించడంతో ఈ బస్సులు మహిళలతో కిటకిటలాడుతున్నాయి. ఆదివారం రెండోరోజు మహబూబ్‌నగర్ ఆర్టీసీ రీజియన్‌లోని అన్ని డిపోల పరిధిలో పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో 1,76,506 మంది మహిళలు ప్రయాణించారు. రీజియన్‌లో ఆదివారం ఒక్కరోజు 3,26,244 మంది ప్రయాణించగా.. వీరిలో మహిళలే 60 శాతానికిపైగా ఉండడం విశేషం. ఉచిత ప్రయాణంతో బస్సుల్లో ఆక్యుపెన్సీ రేషియో పెరుగుతుంది. రీజియన్‌లోని కొన్ని డిపోల్లో ఆదివారం చార్జీలు చెల్లించిన ప్రయాణికుల కంటే మహిళలే ఎక్కువ సంఖ్యలో ప్రయాణించారు.

10వ తేదీ రీజియన్‌లోని డిపోల వారీగా..

డిపో	సాధారణ ప్రయాణికులు	మహిళలు
అచ్చంపేట	12,149	18,426
గద్వాల	19,848	22,182
కల్వకుర్తి	18,392	22,141
కొల్లాపూర్	10,495	13,743
కోస్గి	1,942	3,240
మహబూబ్‌నగర్	20,723	10,855
నాగర్‌కర్నూల్	16,145	11,641
నారాయణపేట	14,310	19,135
షాద్‌నగర్	16,106	26,760
వనపర్తి	19,628	28,383

ప్రభుత్వాస్పత్రికి పుల్లయ్య పేరు పెట్టాలి


వినతిపత్రం అందజేస్తున్న మోహన్ రావు

గద్వాల అర్బన్: జిల్లా కేంద్రంలో ప్రస్తుత ప్రభుత్వాస్పత్రి 1949లో శ్రీ.శే. అయిజ పుల్లయ్య దానం చేసిన 10-12ఎకరాల భూమిలో నిర్మించారని, దానికి ఆయన పేరు పెట్టాలని సోమవారం జిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో జెడ్పీచైర్‌పర్సన్ సరితను సీనియర్ సిటిజన్ ఫోరం అధ్యక్షుడు మోహన్ కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాంధీచౌక్‌లోని దూద్ దవాఖాన భవనానికి అప్పటి దాత బొరవెల్లి కేశమ్మ పేరుగా నామకరణం చేశారని, ప్రభుత్వాస్పత్రికి శ్రీ.శే అయిజ పుల్లయ్య పేరుగా మార్చాలన్నారు. ఈ విషయంపై కలెక్టర్ వల్లూరు క్రాంతికి సైతం వినతిపత్రం అందజేశారు.

సీసీ రోడ్లకు భూమిపూజ చేసిన ఎమ్మెల్యే


భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే విజేయుడు

ఉండవెల్లి: మండల కేంద్రంలోని అంబేద్కర్ బోర్డు కాలనీ, రమణారెడ్డి ఇంటి ముందు ఉన్న సీసీ రోడ్డు నిర్మాణానికి రూ.6లక్షలు మంజూరు కావడంతో సోమవారం ఎమ్మెల్యే విజేయుడు భూమి పూజ చేశారు. అనంతరం మణికంఠ అయ్యప్ప స్వామి ఆలయాలను దర్శించుకున్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచు మగ్బుల్ బాషా, ఎంపీటీసీలు సుంకన్న, రాజశేఖర్, ఆలయ మాజీ చైర్మన్ రవి ప్రకాష్ గౌడు, పీఏసీఎస్ చైర్మన్ గజేంద్రరెడ్డి, వైస్ ఎంపీపీ దేవన్న, నాయకులు దామోదర్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, రామన్‌గౌడు, రఘురెడ్డి, కొండన్న, రాంబాబు, ఖతాల్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి


క్రీడా సామగ్రి అందిస్తున్న హనుమంతునాయుడు

గట్టు: విద్యార్థులు చదువుతో పాటుగా క్రీడల్లో రాణించాలని సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు హనుమంతునాయుడు కోరారు. సోమవారం బల్గెర, చాగదోణలోని పాఠశాలల విద్యార్థులకు ఎంవీ ఫౌండేషన్ వారు సమకూర్చిన క్రీడా సామగ్రిని హనుమంతునాయుడు, సీఆర్‌పీఎఫ్ మండల కన్వీనర్ బొజ్జయ్యనాయుడులు అందజేశారు. ఈ సందర్భంగా హనుమంతునాయుడు మాట్లాడుతూ చదువుకు ఎంత ప్రాధాన్యత ఇస్తున్నారో క్రీడలకు అంతే ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. బడీడు పిల్లలు బడిలోనే ఉండాలని, బాల్య వివాహాలను ప్రతి ఒక్కరూ వ్యతిరేకించాలని కోరారు. కార్యక్రమంలో హెడ్మాస్టర్ రంగన్న, గోపాల్, వీరేష్, శంకర్, చిరంజీవి, రామకృష్ణ, ఎంవీఎఫ్ బాసు నర్సన్న, చాగదోణలో మాజీ ఎంపీటీసీ బుడ్డప్ప, ఉప సర్పంచు పార్వతమ్మ, హెడ్మాస్టర్ అయ్యస్వామి, ఎస్ఎంసీ చైర్మన్ లక్ష్మన్న, సీఆర్‌పీఎఫ్ సభ్యులు పాల్గొన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధంకండి

గద్వాల అర్బన్: త్వరలో జరగబోయే గ్రామ పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు సిద్ధంకావాలని, ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల గెలుపు కోసం ప్రతి కార్యకర్త కృషి చేస్తారని నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ రంజిత్‌కుమార్ తెలిపారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో నడిగడ్డ హక్కుల పోరాట సమితి ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గద్వాల నియోజకవర్గంలో విద్య, వైద్యం, అభివృద్ధి, సంక్షేమం. పేద వర్గాల అభ్యున్నతి కోసం పోరాటం చేసేందుకు ప్రతి ఒక్కరు సిద్ధపడాలని పిలుపునిచ్చారు. సమావేశంలో కన్వీనర్ బుచ్చిబాబు, కార్యదర్శి లవన్న, నాయకులు నాగేష్, ఆవనిశ్రీ, విష్ణు, బలరాం నాయుడు, గోవిందు, ఆయా గ్రామాల అధ్యక్షుడు, ఉపాధ్యక్షులు, కమిటీ నాయకులు పాల్గొన్నారు.

త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం



భగవద్గీత ప్రచారం నిర్వహిస్తున్న సభ్యులు

మాపడానికి, ప్రజల మధ్యలో ఉన్న అసమానతలను తొలగించడానికి, సర్వమతాలకు దేవుడు ఒక్కడేనని ప్రజల్లో దైవ భక్తిని పెంపొందించడానికి దోహదం చేస్తుందన్నారు. కార్యక్రమంలో త్రైత సిద్ధాంత-ప్రబోధ సేవా సమితి హిందూ జ్ఞానవేదిక బింగుదొడ్డి కమిటీ సభ్యులు ఈరన్న, వెంకటేష్, రామచంద్ర, జయమ్మ, నరసమ్మ, పద్మమ్మ, జములమ్మ పాల్గొన్నారు.

అయిజ: త్రైతసిద్ధాంత ప్రబోధ సేవా సమితి హిందూ జ్ఞాన వేదిక బింగుదొడ్డి సభ్యులు మండలంలోని భూంపురంలో సోమవారం త్రైతసిద్ధాంత అనుబంధ గ్రంథాలను ప్రజలకు అందజేశారు. ఈ సందర్భంగా త్రైతసిద్ధాంత- ప్రబోధ సేవా సమితి హిందూ జ్ఞాన వేదిక బింగుదొడ్డి కమిటీ అధ్యక్షుడు లక్ష్మణ్ మాట్లాడారు. త్రైతసిద్ధాంత భగవద్గీత జ్ఞానం ద్వారా సమాజంలో ఉన్న కులమతాలను రూపు